

ప్రజా సేవకుడా..
వర్ధిల్లు వందేళ్ళు...









ప్రజలతో కలిసి నడిచారు... నడుస్తూనే ఉన్నారు...
నడుస్తూనే ఉంటారు.
ఎందుకంటే ప్రజలే ఆయన శ్వాస..ధ్యాస...
ప్రజల కోసం దేనికైనా సిద్ధం...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...

* రైతు భరోసా కేంద్రాలు
* ఉచిత పంటల భీమా
* ఆరోగ్య శ్రీ
* ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్
* ఫీజు రీయింబర్స్‌మెంట్
* అమ్మఒడి
* వృద్ధాప్య పెన్షన్

* పోర్టుల అభివద్ధి
* ఋణ మాఫీ
* జలయజ్ఞం
* మద్య నియంత్రణ
* వైయస్ఆర్ ఆసరా
* వైయస్ఆర్ చేయూత
* పేదలందరికి ఇల్లు

మీతోనే మా పయనం.. మీ మాటే మాకు వేదం...

మేకతోటి దయాసాగర్ IRS (Rtd)
మేనేజింగ్ డైరెక్టర్
మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్

మేకతోటి సుచరిత
హోమ్ శాఖ మాజీ మంత్రివర్యులు,
ప్రత్తిపాడు శాసనసభ్యురాలు
తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త

రేపు విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

మంగళగిరి: నగరంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 22న ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ సత్య నారాయణ బుధవారం తెలిపారు. వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులందరికి వాటిని అందజేయ నున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు తన కార్యాలయంలో ట్యాబ్‌లను ఆయన పం పిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొనాలని కోరారు.


ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఈఓ సత్యనారాయణ





క్రీస్తు జననం సర్వ మానవాళికి శుభ సంకేతం


వేడుకల్లో ఎంపీడీవో దీప్తి, ఏపీఎం, సీసీలు

తాడికొండ: క్రీస్తు జననం సర్వ మానవాళికి శుభ సంకేతమని ఎంపీడీవో అత్తోట దీప్తి అన్నారు. వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వ హించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా క్రీస్తు పుట్టుక విశేషాలను స్థానిక సంఘ కాపరి వివరించగా, కేక్ కట్ చేసి, సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్టు ఏరియా కో–ఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, ఏపీఎం సాంబశివరావు, సీసీలు, వీవోఏలు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మంగళగిరి: ఉండవల్లి కరకట్టపై ఉన్న చిగురు ఆశ్రమంలో మంగళవారం రాత్రి నవ జీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమా నికి గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్‌కు చెందిన ప్రావిన్స్ ప్రొవిన్షియల్ ఫాదర్ శాంతి యోగో మాట్లాడుతూ ప్రేమ శాంతి స్వరూపమైన క్రీస్తు ఆచరణలు అనుసరణీయమన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బాలభవన్ ప్రతినిధులు ఫాదర్లు ఎస్.రత్నకుమార్, అంతయ్య, కిరణ్ పాల్గొన్నారు.


అలరించిన చిన్నారుల నృత్యం


శీతాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

ఫిరంగిపురం: గురుడాచ లపాలెంలో బుధవారం ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా 85మందికి రక్త, మూత్ర పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు అంద జేశారు. ఫిరంగిపురం పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్తేరురాణి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో విద్యార్థుల బరువు, ఎత్తు, రక్త పరీక్షలు చేశారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలు అందజే శారు. శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. చేతుల శుభ్రతతో పాటు, వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీహెచ్ఓ వెంకటరమణ, హెచ్ఎస్ షేక్.వలి, ఎంఎల్‌హెచ్‌పీ సుజాత, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు ఎస్తేరురాణి

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

పొన్నూరు: ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు న్నారని మామిళ్లపల్లి సర్పంచియానాదిరావు పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో బుధవారం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్డుల్ని ప్రజలకు పంపిణీ చేశారు.








నేడు సీఎం పుట్టిన రోజు వేడుకలు

మంగళగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నివాసం వద్ద కేక్ కట్ చేసిన అనంతరరం నగరంలో గౌతమబుద్ధా రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పాల్గొంటారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం

పామర్రు: వైఎస్సార్ బీమాలో భాగంగా సచివాలయం-1 పరిధిలో మృతుని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. మారిశెట్టి సుబ్రమణ్యం (30) ఈ నెల 15వ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి తక్షణ సహాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను మృతుడి భార్యకు ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. వార్డు మెంబర్లు తాడిశెట్టి కుమార్, ఓబులశెట్టి కోటయ్య, స్థానికులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ స్మార్టు కార్డుల పంపిణీ



మేడికొండూరు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ బ్రోచర్‌ను జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న ఆవిష్కరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రజలు భయపడేవారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితిని సీఎం మార్చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు షేక్ బాజీ, సొసైటీ చైర్మన్ పి.జయరావు, ఎంఈఓ డాక్టర్ అనురూప్ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



మంగళగిరి: నగర పరిధిలోని నిర్మల ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన 18వ సీఎస్ఏ సౌత్ జోన్ క్రీడా పోటీల్లో పతకాలు సాధించినట్లు హెచ్ఎం సిస్టర్ జ్ఞాన సుందరి తెలిపారు. స్కూలు కరస్పాండెంట్, సెక్రటరీ జాన్‌పాల్, ఫాదర్ ఇన్నబాబు బుధవారం వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు డి.రమేష్, డి.వెంకటేష్, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







చినపాలెంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మంగళగిరి: దుగ్గిరాల మండలంలోని పేరుకలపూడి , చినపాలెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, ఎంపీడీఓ డి.వీరయ్య, మెడికల్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, సర్పంచ్ గంపల గంగాధర్ పాల్గొన్నారు. డ్వాక్రా గ్రూపులకు కల్పించే రుణాలు, ఉపాధిని వివరించారు. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ ధ్రువీకరణ పత్రాలు, సిలిండర్లు పంపిణీ చేశారు.


ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు

విజయకీలాద్రిపై చతుర్వేద పారాయణం

మంగళగిరి: నగర పరిధిలోని తాడేపల్లి సీతానగరం విజయకీలాద్రిపై బుధవారం చతుర్వేద పారాయణం నిర్వహించారు. లోక కల్యాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు మూడు రోజుల పాటు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా చతుర్వేద పారాయణం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.





డివైడర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ఫిరంగిపురం: ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటన మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీసు ఎదురుగా బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కర్నూలు నుంచి 30 మంది ప్రయాణికులతో విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు డివైడర్ ఎక్కింది. ఈ టనలో ప్రయాణికులకు స్వల్పగాయాలు కాగా ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. మరో బస్సులో వారిని సిబ్బంది పంపించివేశారు. అనంతరం బస్సును డివైడర్ నుంచి ప్రక్కకు తీసుకువచ్చారు.


డివైడర్ పైకి ఎక్కిన బస్సు

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

మేడికొండూరు: స్థానిక భవిత స్కూల్‌లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అందించే సౌకర్యాలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి షేక్‌అబ్దుల్ హలీం అన్నారు. ఈసందర్భంగా దివ్యాంగులకు ట్యాబులు, ఎమ్మార్ కిట్లు, గిఫ్ట్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూలు అధ్యాపకులు బి.సుబ్బారావు, ఎస్.గణేష పాల్గొన్నారు.


విద్యార్థులతో ఎంఈఓ అబ్దుల్‌హలీం

నడక మార్గాన శ్రీశైలానికి శివస్వాములు

ఫిరంగిపురం: వేములూరిపాడు గ్రామానికి చెందిన శివ మాలధారులు ఇరుముడులతో నడక మార్గాన శ్రీశైలం బయలు దేరారు. జలపాలేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ఉమాపతి శాస్త్రి మాలధారులకు ఇరుముడి పూజలు చేశారు. గ్రామానికి చెందిన బోస్ స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శ్రీశైలానికి బయలు దేరారు. తొమ్మదేళ్లుగా మాలధారణ చేసి, నడక మార్గాన శ్రీశైలానికి వెళ్తున్నట్లు వారు తెలిపారు.



నేడు ఎమ్మెల్యే సుచరిత ప్రత్యేక పూజలు

తాడికొండ: నేడు తుళ్లూరు మండలం వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి, పత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గుంటూరులోని తన కార్యాలయంలో 10:30 గంటలకు వేడుకలు నిర్వహించి, మధ్యాహ్నం 3 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొననున్నట్లు తెలిపారు. తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె తొలిసారి అధికారికంగా పర్యటించనున్నారు.



















వైయస్ఆర్ చేయూత
26 లక్షల మంది మహిళలకు రూ. 14 వేల కోట్ల సహాయం
వైయస్ఆర్ ఆసరా
ఏప్రిల్ 11, 2019 వరకు SHG గ్రూపులకు ఉన్న రూ. 25 వేల కోట్ల రుణాల బకాయిలు చెల్లింపు
ఇప్పటికే 79 లక్షల SHG అక్కచెల్లెమ్మలకు రూ. 19 వేల కోట్ల లబ్ధి
అమ్మ ఒడి
విద్యార్థులకు 75% హాజరు ఉంటే ప్రతి ఏటా రూ. 15,000 ఆర్థిక సహాయం
44 లక్షల మంది తల్లులకు రూ. 26 వేల కోట్ల లబ్ధి
సచివాలయం, వాలంటీర్లు
పౌర సేవలు అన్నింటికీ ఒకే చోట పరిష్కారం, మీ గడప వద్దకే ప్రభుత్వ సేవలు
15 వేల సచివాలయాల ఏర్పాటు, 2.6 లక్షల వాలంటీర్ల నియామకం
జల యజ్ఞం
ఇప్పటికే 1 లక్ష ఎకరాల అదనపు ఆయకట్టు, 4 లక్షల ఎకరాల స్థిరీకరణ
జగనన్న భూ హక్కు, భూ రక్ష
సమగ్ర భూ రీ-సర్వే మరియు యాజమాన్య డేటా డిజిటలైజేషన్
17640 గ్రామాలు, 123 పట్టణ ప్రాంతాలు, 40230 జనావాసాల్లో భూ సర్వే
మద్య నియంత్రణ
విడతల వారీగా మద్య నియంత్రణ
33% షాపులు తగ్గింపు, 43 వేల బెల్ట్ షాపులు, 4300 పర్మిట్ రూమ్స్ మూసివేత
పెన్షన్ కానుక
66 లక్షల మంది పింఛనుదారులకు రూ. 77 వేల కోట్ల లబ్ధి
రైతు భరోసా
52 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్ల లబ్ధి
ఫీజు రీయింబర్స్‌మెంట్
26 లక్షల మంది విద్యార్థులకు రూ. 15 వేల కోట్ల లబ్ధి
ఉచిత పంటల బీమా
ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే పంట నష్టానికి రైతులకు ఉచిత పంటల బీమా
54 లక్షల మంది రైతులకు రూ. 7800 కోట్ల లబ్ధి
రైతు భరోసా కేంద్రాలు
రైతన్నల సంక్షేమం కోసం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం రూ. 1,71,000 కోట్లు
నాడు నేడు ఆరోగ్యం
ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు
రూ. 16 వేల కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్పు
ఇళ్ల నిర్మాణం
రూ. 75 వేల కోట్ల విలువైన 31 లక్షల ఇళ్ల పట్టాలు. 22 లక్షల ఇళ్ల నిర్మాణం
ఆరోగ్యశ్రీ
27 లక్షల మంది పేషెంట్లకు రూ. 8800 కోట్ల విలువైన వైద్య సేవలు
ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్
వైద్యుల ద్వారా ప్రజల ఇంటి వద్దకే ఆరోగ్య సంరక్షణ సేవలు
1.9 కోట్ల మందికి సేవలు 10,037 విలేజ్ క్లినిక్‌లు, 542 UHCs ఏర్పాటు
జలయజ్ఞం
జన్మదిన శుభాకాంక్షలు
సుదీర్ఘ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని,
ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన
అతి తక్కువ కాలంలోనే అన్ని హామీలను
నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి, మన ప్రియతమ నాయకులు
శ్రీ వై.యస్. జగన్ మోహన్‌రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గంజి చిరంజీవి
అధ్యక్షులు : రాష్ట్ర చేనేత విభాగం
మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త